క్లుప్తంగా

ఉసేన్‌స్వామి దర్గాకు పోటెత్తిన భక్తులు



ఉసేన్‌స్వామికి ఫాతెహాలు సమర్పిస్తున్న భక్తులు

కోవెలకుంట్ల: మండలంలోని రేవనూరులో వెలసిన ఉసేన్‌స్వామి దర్గాకు గురువారం భక్తులు పోటెత్తారు. జిల్లాతోపాటు కర్నూలు, వైఎస్సార్, అనంతపురం జిల్లాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. జెండాలు, పూలదట్టీలను ఊరేగింపుగా తీసుకెళ్లి స్వామివారికి ఫాతెహాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

బడిబాటపై ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థినులు

కోవెలకుంట్ల: బడిబయటి పిల్లలందరినీ బడుల్లో చేర్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న బడిబాట కార్యక్రమంపై గురువారం ఎంఈఓలు వెంకట్రామిరెడ్డి, వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఆరు సంవత్సరాలు పైబడి 18 సంవత్సరాల్లోపు వయసు ఉండి బడికి దూరంగా ఉన్న పిల్లలందరినీ విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం బడిబాట కార్యక్రమం అమలు చేస్తోందని ఈ సందర్భంగా ఎంఈఓలు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అరుణకుమారి, ఉపాధ్యాయులు ధరణిదేవి, శ్రీదేవి, తిరుమలదేవి, వేదవతి, సీఆర్‌పీ కుళాయప్ప పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ కుళాయి



బోరు వేస్తున్న దృశ్యం

కోవెలకుంట్ల: జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇస్తామని అమడాల సర్పంచ్ బాలమద్దిలేటి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ తాగునీటి వసతి కల్పించేందుకు రెండు బోర్లు ఏర్పాటు చేశామన్నారు. పథకం కింద గ్రామంలో ఓవర్‌హెడ్ ట్యాంకు, బోర్లు, పైప్‌లైన్ ఏర్పాటుకు ప్రభుత్వం రూ. 78 లక్షలు మంజూరు చేసిందన్నారు. త్వరలో ట్యాంకు, పైప్‌లైన్ ఏర్పాటు చేసి కుళాయిల ద్వారా మంచినీటిని సరఫరా చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు శంకరయ్య, వెంకటేశ్వర రెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

ప్యాపిలి: ఓటరుగా 18 సంవత్సరాలు పైబడిన వారు తప్పనిసరిగా పేరు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ చంద్రశేఖర్‌వర్మ, ఎంపీడీఓ ఫజుల్ రహిమాన్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన విద్యార్థులకు ఓటరు నమోదు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ కొత్తగా ఓటరు జాబితాలో పేర్లు నమోదుకు బీఎల్‌ఓలను సంప్రదించాలన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు



శ్రీ సాంబశివుడి పూజల్లో పాల్గొన్న భక్తులు

డోన్ టౌన్ : స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో వెలసిన శ్రీ సాంబ శివాలయంలో కార్తీక పౌర్ణమి ఆరుద్ర ఉత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కొప్పు శేషావలిశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి వేకువ జాము నుంచి పంచామృత, జల, రుద్ర, బిల్వ, సుగంధ, కుంకుమ, పసుపు ద్రవ్యాలు, హరిద్రోదక, కుంకుమ, తిలాక్షలతో అభిషేకం చేశారు. అనంతరం వస్త్రాలంకరణ చేసి శివ అష్టోత్తర బిల్వ, లింగాష్టకములతో అర్చనలు, మహా నైవేద్యం, మహా మంగళ హారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసంలో ఆరుద్ర నక్షత్రం అత్యంత పవిత్రమైనదని లోక కల్యాణార్థం ఈ కార్యక్రమాలు నిర్వహించినట్లు అర్చకులు తెలిపారు.

శ్రీశైలంలో నేటి నుంచి గరికపాటి ప్రవచనాలు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైలదేవస్థానం ఆధ్వర్యంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకుని ధార్మిక కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం నుంచి మహాసహస్రావధాని డాక్టర్ గరికపాటి నరసింహారావు చే 'శ్రీ భ్రమరాంబాష్టకం' పై ప్రవచన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆలయ దక్షిణమాడవీధిలోని ధర్మపథం వేదిక వద్ద సాయంత్రం 7 గంటలకు ప్రవచన కార్యక్రమం ఉంటుంది. కార్యక్రమంలో ప్రవచకులు శ్రీభ్రమరాంబాదేవి అమ్మవారి అష్టకంలోని విశేషాలను వివరించనున్నారు.

సీఎం జగనన్నతోనే సంక్షేమ పాలన



ఆర్‌ఎస్ రంగాపురంలో సంక్షేమ బోర్డు ఆవిష్కరించిన ఎంపీపీ బుగ్గన



డోన్ పట్టణంలో అభివృద్ధి పథకాల బోర్డును ఆవిష్కరించిన దృశ్యం



మాట్లాడుతున్న ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి

బేతంచెర్ల: సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డితోనే సంక్షేమ పాలన సాధ్యమని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని ఆర్‌ఎస్ రంగాపురం గ్రామంలోని సచివాలయం -2 పరిధిలో పల్లెకు పోదాం, ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని ఇన్‌చార్జి ఎంపీడీఓ దస్తగిరి బాబు,గ్రామ సర్పంచ్ గుమ్మ గాల్ల రాజు, ఉప సర్పంచ్ సత్యం రెడ్డి, ఎంపీటీసీలు నాగేషు, వెంకట సుబ్బమ్మ, కోఆప్షన్ సభ్యుడు రహంతుల్లా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హాయంలో గ్రామల్లో పథకాల ద్వార ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రజలకు అమలైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి వివరాల రూ. 25 కోట్ల బోర్డును ఎంపీపీ, చైర్మన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు నారాయణ, మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్ రామ చంద్రుడు, పంచాయతీ కార్యదర్శులు కృష్ణమూర్తి, సుమలత, గ్రామమాజీ సర్పంచ్ జగన్ మోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వర్‌రెడ్డి, నాయకులు గూని నాగరాజు, నాగేశ్వర్‌రెడ్డి, సాగర్, మహబూబ్ బాషా, తిమోతి, మోహన్ రెడ్డి, ఎద్దులన్న, గోరుమానుకొండ సర్పంచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

డోన్ : పేద, మధ్య తరగతి ప్రజల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. స్థానిక నాల్గవ సచివాలయం పరిధిలోని 5వ వార్డు పాతపేటలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలను అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. సంక్షేమానికి సంబంధించిన వివరాల బోర్డును ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంట్రామిరెడ్డి, వైస్‌చైర్మన్ కోట్రికె హరికిషన్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కురుకుంద హరి, కౌన్సిలర్ కటిక వేణు, సచివాలయ కన్వీనర్లు మేడా రఘు, వాలంటీర్లు పాల్గొన్నారు.

డోన్ రూరల్ : పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని... గత టీడీపీ, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలన వ్యత్యాసాలను ప్రజలు గమనించాలని రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి కోరారు. మండల పరిధిలోని కోట్రాయి గ్రామంలో ఎంపీడీఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు సీఎం కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు, రేగటి రాజశేఖర్‌రెడ్డిలు మాట్లాడుతూ డోన్ నియోజకవర్గంలో 2,400కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తుంటే టీడీపీ నాయకులు ఎక్కడ జరిగిందనడం అవివేకమని మండిపడ్డారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామచంద్రుడు, సర్పంచ్ అలంకొండ తేజోమణి, కేడీసీసీ డైరెక్టర్ తిరుమల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు



సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ

ప్యాపిలి: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో అన్ని సామాజిక వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని జెడ్పీటీసీ సభ్యులు బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు బొర్రా మల్లికార్జునరెడ్డి అన్నారు. మండల పరిధిలోని పీఆర్ పల్లెలో గురువారం పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ మహేశ్వరి, ఉప సర్పంచ్ మహేశ్వరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు పీఆర్ పల్లె గ్రామంలో ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా రూ. 15 కోట్ల మేర లబ్ధి చేకూరిందన్నారు. కార్యక్రమంలో న్యాయవాది నాగభూషణ్ రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు నరసింహారెడ్డి, ప్రేమసాగర్ రెడ్డి, రాజారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వెంకటేశ్, అల్లిమారెడ్డి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అవుకు టన్నెల్‌ను ప్రారంభించిన సీఎం

- వెల్లువెత్తిన హర్షాతిరేకాలు

అవుకు: మండల పరిధిలోని మెట్టుపల్లె సమీపాన నిర్మించిన అవుకు రెండవ టన్నెల్‌ను గురువారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఏళ్లతరబడి నెలకొన్న కల నెరవేరడంతో రైతులు, ప్రజల నుంచి హర్షాతిరేకాలు వెల్లువెత్తాయి. రైతులు, యువత జై జగన్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. వైఎస్సార్‌సీపీ నేతలు కాటసాని ఓబుల్ రెడ్డి, ఏపీ స్టేట్ ఇరిగేషన్ చైర్‌పర్సన్ కర్రా గిరిజా, మాజీ ఎమ్మెల్యే ఎస్‌వీ మోహన్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ సొసైటీ చైర్‌పర్సన్ శిరోమణి మద్దయ్య, చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి, అవుకు ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి, అవుకు జెడ్పీటీసీ చల్లా శ్రీలక్ష్మీ, కాటసాని ప్రసాద్ రెడ్డి, కాటసాని తిరుపాల్ రెడ్డి, మల్కిరెడ్డి సుబ్బారెడ్డి, గుండం సూర్య ప్రకాశ్ రెడ్డి, పోచా శీలా రెడ్డి, ఎర్రబోతుల ఉదయ భాస్కర్ రెడ్డి హెలికాప్టర్ వద్ద సీఎంకు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. టన్నెల్‌ను ప్రారంభించిన అనంతరం సీఎం హెలిప్యాడ్ వద్దకు చేరున్నారు. అక్కడ స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు చల్లా విజయ భాస్కర్ రెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాస రెడ్డి, ముడియాల జయచంద్రారెడ్డి, చల్లా చరణ్ రెడ్డి, చల్లా చైతన్య రెడ్డి, మొట్ల రామిరెడ్డి, గెలగాని అయ్యపురెడ్డి, గోపవరం గోపాల్ రెడ్డి, కునుకుంట్ల రాముడు, ఆల్వ కృష్ణమూర్తి తదితర నాయకులు సీఎంను కలిశారు.

బనగానపల్లెలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

బనగానపల్లె రూరల్ : స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో పట్టణ సర్పంచ్ ఈసారి యల్లమ్మ అధ్యక్షతన గురువారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ శివ శంకరుడు, ఎంఈఓ స్వరూప, మండల వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి తదితర అధికారులు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. అదేవిధంగా మధ్యాహ్నం తమ్మడపల్లె గ్రామంలో ప్రత్యేక అధికారి మహేష్, సర్పంచ్ వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో సంకల్పయాత్ర జరిగింది. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం గృహ విజ్ఞాన శాస్త్రవేత్త లక్ష్మీప్రియ, మండల ఇన్‌చార్జి ఈఓఆర్‌డీ గురుప్రసాద్, పంచాయతీ కార్యదర్శి శివశంకర్ నాయక్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి అయ్యప్ప స్వాములకు అన్నదానం

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని కనకాద్రిపల్లె అయ్యప్ప స్వామి ఆలయంలో శుక్రవారం నుంచి జనవరి 13వ తేదీ వరకు అయ్యప్ప, శివస్వాములతో పాటు ఇతర దీక్ష పరులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. దాతల సహకారంతో చేపడుతున్న అన్నదాన కార్యక్రమాన్ని స్వాములు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు



కోవెలకుంట్లలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించిన అధికారులు



సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ వెంకటేశ్వర రెడ్డి



పలుకూరులో సంక్షేమ పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న దృశ్యం



సంక్షేమ పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గుర్విరెడ్డి

కోవెలకుంట్ల: రాష్ట్ర ప్రభుత్వం అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు వర్తింప చేస్తోందని ఎంపీడీఓ సయ్యదున్నీసా తెలిపారు. స్థానిక మేజర్ గ్రామ పంచాయతీలోని 3వ గ్రామ సచివాలయ పరిధిలో గురువారం పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సచివాలయ పరిధిలో సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులకు డీబీటీ ద్వారా రూ. 16.66 కోట్లు, నాన్ డీబీటీ ద్వారా రూ. 7.18కోట్లు, వివిధ అభివృద్ధి పనులకు రూ. 4.38 కోట్లు వెచ్చించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈఓ గోపీనాథ్, ఎంఎల్‌ఓ రమేష్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

సుంకేసులలో 'పల్లెకు పోదాం'

అవుకు: మండల పరిధిలోని సుంకేసులలో ఎంపీడీఓ వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రానికి వైఎస్ జగన్ ఎందుకావాలో ప్రజలకు వివరించి, వారు లబ్ధిపొందిన సంక్షేమ పథకాల వివరాల బుక్‌లెట్‌ను అందించాలని వలంటీర్లకు ఎంపీడీఓ సూచించారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి గ్రామంలో జరిగిన అభివృద్ధి, ప్రజలకు అందిన సంక్షేమ పథకాల నగదు వివరాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ తల్లం సుబ్రహ్మణ్యం, మంచాల నాగేశ్వర రెడ్డి, పురుషోత్తం రెడ్డి, తులసీశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ సంక్షేమ పథకాలు

బనగానపల్లె : సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పార్టీలు, కులమతాలకు అతీతంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని పలుకూరు సచివాలయం-2 వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం సర్పంచ్ కోనేటి సుమలత అధ్యక్షతన జరిగింది. సంక్షేమ పథకాల ఫ్లెక్సీ, వైఎస్సార్‌సీపీ జెండాను వారు ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వర్తించిన సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శివకృష్ణ, ఎంపీటీసీ లక్ష్మీదేవి, పంచాయతీ ఈఓ శ్రీనివాసులు, సచివాలయ కన్వీనర్ కాతా వెంకటసుబ్బారెడ్డిగారి పుల్లారెడ్డి, ఎంఎల్‌ఓ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం

కొలిమిగుండ్ల: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి జరిగిందని, రానున్న ఎన్నికల్లో మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకుంటే ఇంత కంటే మెరుగైన పాలన సాగుతుందని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం తుమ్మలపెంట గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాల బోర్డుతో పాటు వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. టీడీపీ, వైఎస్సార్ సీపీ ప్రభుత్వాల పాలన మధ్య తేడాను ప్రజలు గుర్తించాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లేశ్వరి, ఉపసర్పంచ్ తోట శివశంకరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు తోట మల్లేశ్వర రెడ్డి, బాలస్వామిరెడ్డి, యాతం పెద్దిరెడ్డి, లక్ష్మిరెడ్డి, రామాంజనేయులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్తపై టీడీపీ కార్యకర్తల దాడి

- వైఎస్సార్‌సీపీ కార్యకర్తపై టీడీపీ కార్యకర్తల దాడి



గాయపడిన జయరాముడు

ప్యాపిలి: మండల పరిధిలోని కలచట్ల గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త జయరాముడుపై అదే గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు రాణాప్రతాప్, రాజాప్రతాప్ కొడవలితో దాడి చేశారు. గురువారం జరిగిన ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఎస్ రంగాపురం గ్రామంలో కొద్ది రోజులుగా నీటి ఎద్దడి నెలకొంది. దీంతో ఎర్రగుంట్లపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి ఎస్ రంగాపురం గ్రామానికి ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నాడు. గురువారం వెంకటేశ్ అనే రైతుకు చెందిన బోరు నుంచి వేణుగోపాల్‌రెడ్డి ట్యాంకర్‌లో నీరు నింపుకుని వెళ్లిపోయాడు. వైఎస్సార్‌సీపీ నాయకుడు నీటి సరఫరా చేస్తుండటాన్ని టీడీపీ కార్యకర్తలు రాణాప్రతాప్, రాజాప్రతాప్ జీర్ణించుకోలేకపోయారు. దీంతో వారు 'వేణుగోపాల్ రెడ్డికి నీరు ఎందుకు పట్టిస్తున్నావు? అని ప్రశ్నిస్తూ వెంకటేశ్ మేనల్లుడు జయరాముడిపై కొడవలితో దాడి చేశారు. గాయపడిన జయరాముడు ప్యాపిలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

హెచ్ఐవీ సమూలంగా నిర్మూలించాలి



మాట్లాడుతున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భారతి

డోన్ : ఆరోగ్యకరమైన సమాజం నిర్మించేందుకు హెచ్ఐవీ/ఎయిడ్స్‌ను సమూలంగా నిర్మూలించాల్సిన బాధ్యత యువతరంపై ఉందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం భారతి తెలిపారు. హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు మేనేజర్ మధుకుమార్ అధ్యక్షతన గురువారం డిగ్రీ కళాశాల ఆవరణలో హెచ్ఐవీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ హెచ్ఐవీపై ప్రజలలో ఉన్న అపోహలను తొలగించాలని, వ్యాధిగ్రస్తుల పట్ల ప్రేమ, అభిమానాలు కనబరచాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వీరాచారి, అధ్యాపకులు లక్ష్మయ్య, డాక్టర్ స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

పంప్‌హౌస్‌లో పనుల పరిశీలన



పంప్‌హౌస్‌లో క్లీనింగ్ పనులను పరిశీలిస్తున్న సప్తశైల రాజేష్

డోన్ : ప్రజలకు స్వచ్ఛమైన శుద్ధజలం సరఫరా చేసేందుకు పేరంటాలమ్మ గుడి వద్ద ఉన్న పంప్ హౌస్‌ను క్లీనింగ్ చేయించామని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. ఈ మేరకు గురువారం పంప్‌హౌస్‌ను కమిషనర్ వెంకట్రామిరెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. కొద్ది రోజులుగా పంప్‌హౌస్‌లో పూడిక చేరి నీరు కలుషితమవుతుందనే ఫిర్యాదుల నేపథ్యంలో శుభ్రం చేసే పనులను మొదలుపెట్టామని చైర్మన్ చెప్పారు. ఈ పనుల మూలంగా గత రెండు రోజులుగా పట్టణ ప్రజలకు మంచినీటి సరఫరాలో అంతరాయం కలిగిందన్నారు. శుక్రవారం నుండి యథావిధిగా నీటిని పట్టణ ప్రజలకు సరఫరా చేస్తామన్నారు.

బాలలను పనిలో పెట్టుకుంటే చర్యలు



సంజామలలో దుకాణాన్ని పరిశీలిస్తున్న శోభరాణి

సంజామల: చదువుకోవాల్సిన చిన్నారులను పనుల్లో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని బనగానపల్లె అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శోభరాణి హెచ్చరించారు. మండల కేంద్రం సంజామలలో గురువారం ఆమె దుకాణాలను తనిఖీ చేశారు. పిల్లలతో పనులు చేయిస్తే చట్టరీత్యా నేరమనే విషయాన్ని ప్రతిఒక్కరూ తెలుసుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. కార్యక్రమంలో సంజామల ఎంఈఓలు రాజయ్య,ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

యువకుడికి గాయాలు

కోవెలకుంట్ల: మండలంలోని పొట్టిపాడు గ్రామ సమీపంలో వరికోత యంత్రంలో ప్రమావశాత్తు కాలు పడి గురువారం ఓ యువకుడికి గాయాలయ్యాయి. 108 అంబులెన్స్ సిబ్బంది సమాచారం మేరకు.. ఉయ్యాలవాడ మండలం హరివరం గ్రామానికి చెందిన యువకుడు విజయుడు పొట్టిపాడు గ్రామానికి వరికోత పనులకు వెళ్లాడు. యంత్రం సాయంతో వరి కోస్తుండగా ప్రమాదశాత్తు మిషన్‌లో కాలు పడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. తోటి కూలీలు 108 అంబులెన్స్‌కు సమాచారం చేరవేయడంతో ఈఎంటీ శ్రీనివాసులు, పైలెట్ రమణ ప్రాథమిక చికిత్స నిర్వహించి నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కోలుకోలేక వ్యక్తి మృతి

డోన్ రూరల్ : మండల పరిధిలోని కొచ్చెర్వు గ్రామానికి చెందిన షేక్ చిన్నమాబు(24) కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక గురువారం మృతి చెందినట్లు రూరల్ పోలీసులు తెలిపారు. చిన్నమాబు అదే గ్రామానికి చెందిన కురువ లక్ష్మన్న ఇంట్లో నవంబర్ 24న కరెంట్ పని చేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురవ్వగా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారన్నారు. మృతుడి తండ్రి షేక్ ఇబ్రహీం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

15 నుంచి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు

డోన్ రూరల్ : డిసెంబర్15 నుంచి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని ఎంపీడీఓ శ్రీనివాసులు గురువారం ప్రకటనలో తెలిపారు. 15సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఈ పోటీలలో పాల్గొనవచ్చని తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 15నుంచి 20 వరకు గ్రామ, వార్డు స్థాయి, 21నుంచి జనవరి 4వ తేదీ వరకు మండల స్థాయి, జనవరి 5నుంచి 10వ తేదీ వరకు నియోజకవర్గ స్థాయి, 11నుంచి 21వ తేదీ వరకు జిల్లా స్థాయి, 22 నుంచి 26వ తేదీ వరకు రాష్ట్ర స్థాయిలో క్రీడా పోటీలు ఉంటాయని వివరించారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

కొలిమిగుండ్ల: మండల కేంద్రం కొలిమిగుండ్లలోని షిర్డీసాయి ఫంక్షన్ హాల్‌లో మండల గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి ప్రారంభించారు. రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. 40మందికి పైగానే యువకులు రక్తదానం చేశారు. రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగరాజు, సంజామల మండల మానవతా స్వచ్ఛంద సంస్థ నాయకులు నరసింహమూర్తి, కొలిమిగుండ్ల మండల రెడ్‌క్రాస్ ప్రతినిధులు హుసేన్‌వలి, గురుమోహన్, చంద్రమోహన్‌గౌడ్, సుబ్బరాయుడు, కొండయ్య, అచ్యుత తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు ఏర్పాటుతో తీరనున్న రైతుల కష్టాలు



మార్కెట్ యార్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ బుగ్గన, నగర పంచాయతీ చైర్మన్ చలంరెడ్డి

బేతంచెర్ల: మండల కేంద్రం బేతంచెర్ల పట్టణంలో మార్కెట్ యార్డు ఏర్పాటుతో రైతులకు కష్టాలు తీరనున్నాయని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి అన్నారు. పట్టణ సమీపాన కొలుములపల్లె రహదారిలో రైతుల సౌకర్యార్థం మంత్రి బుగ్గన చొరవతో రూ.60 లక్షలతో నిర్మిస్తున్న మార్కెట్ యార్డు నిర్మాణ పనులను గురువారం వారు పరిశీలించారు. పనులు నాణ్యతగా చేపట్టడంతోపాటు వేగవంతం చేయాలని కంట్రాక్టర్‌కు సూచించారు. భవిష్యత్తులో రైతుల బనగానపల్లె, డోన్, నంద్యాల, కర్నూలు వెళ్లకుండా ఇక్కడే కూరగాయలు విక్రయాలు చేసకోవచ్చని తెలిపారు.

సీసీ రోడ్లు, డ్రైనేజీ కాల్వల పనులు ప్రారంభం

పట్టణంలోని దుర్గాపేట న్యూ బిల్డింగ్ కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ కాల్వల ఏర్పాటు పనులు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ మేరకు పనులను కమిషనర్ రమేష్‌తో కలిసి నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి పరిశీలించారు. నాణ్యతగా చేపట్టాలని చైర్మన్ కాంట్రాక్టర్‌కు సూచించారు.

గురజాడ అప్పారావు వర్ధంతి



పాతపేట హైస్కూల్లో నివాళులర్పిస్తున్న దృశ్యం

డోన్ టౌన్: పాతపేట హైస్కూల్లో గురజాడ అప్పారావు వర్ధంతి పురస్కరించుకొని గురువారం ఆయన చిత్ర పటానికి హెచ్‌ఎం వెంకటసుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గురజాడ అప్పారావు సమసమాజ స్థాపనకు చేసిన సేవలను ఈ సందర్భంగా హెచ్‌ఎం గుర్తు చేశారు. కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు రాధ, దేవేంద్రప్ప, రవిశేఖర్, వెంకటరమణ, వెంకటలక్ష్మీ, లక్ష్మీకాంతరెడ్డి, మధుసూదనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొండపేట ఎంపీపీ స్కూల్‌లో...

కొండపేట ఎంపీపీ స్కూల్‌లో గురువారం సామాజిక కార్యకర్త మమ్మద్ రఫీ ఆధ్వర్యంలో గురజాడ వర్ధంతి, భౌతిక జీవ వృక్ష శాస్త్ర వేత్త జగదీష్ చంద్రబోస్ జయంతిని నిర్వహించారు. వారి చిత్ర పటాలకు హెచ్‌ఎం రాంభూపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుర్షిద్‌బేగం, కృష్ణకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

చురుగ్గా వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు



రూ.35 లక్షలతో నిర్మిస్తున్న ఓహెచ్‌ఆర్ ట్యాంక్

సంజామల: మండల కేంద్రం సంజామలలో ఓహెచ్‌ఆర్ ట్యాంక్ నిర్మాణ పనులు చురుగ్గా సాగతున్నాయి. గ్రామ ప్రజల త్రాగు నీటి సమస్యలు గత టీడీపీ ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోలేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో శ్వాశతంగా తాగు నీటి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టారు. జల్‌జీవన్ పథకం కింద 40 వేల లీటర్ల నీటి సామర్థ్యంతో ట్యాంక్ నిర్మించేందుకు రూ.35 లక్షలు మంజూరు చేయించారు. ఈ మేరకు చేపట్టిన పనులు చివరి దశకు చేరుకున్నాయి. శ్వాశ్వతంగా నీటి పరిష్కారం చూపుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి గుండం సూర్య ప్రకాష్ రెడ్డికి సంజామల గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు. నేల రోజుల్లో వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని సర్పంచ్ గుండం రాజేశ్వరమ్మ తెలిపారు.